ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

❖ మోసం చేసుడే కాంగ్రెస్ ఆలోచన

బెజ్జూర్, నవంబర్ 22 : రైతులను మోసం చేసుడే కాంగ్రెసోళ్ల ఆలోచన. వాళ్ల అధికారంలోకి వచ్చి కరెంట్ బాధలు పెడితే రైతులంతా ఇగ మళ్లీ ములమ్ముకునుడే అయితది. రేవంత్ రెడ్డి మూడు గంటలే కరెంట్ చాలంటున్నడు. గిట్లయితే ఇగ ఎవుసం, గోడ్డూ గోడ అమ్ముకునుడే అయితది. కేసీఆర్ 24 గంటలు కరెంట్ ఉచితంగానే ఇస్తుంటే రేవంతేమో గిట్ట మాట్లాడుతున్నడు. ఈ ఎన్నికల కాంగ్రెసోళ్లకు గట్టిగ బుద్ధి చెప్పాలె. లేకుంటే వాళ్లను నెత్తినెక్కించుకుంటే మనకే సుక్కలు సూపెడుతరు. తెలంగాణ పచ్చగా ఉండాలంటే మళ్లీ సీఎం కేసీఆరే ముఖ్య మంత్రి కావాలె. కటుకెన్నేనే ఇయ్యాల పొలాలకు నీళ్లు పారుతున్నయి. మరి అది వద్దని కొత్త పార్టీకి ఎందుకు చాన్స్ ఇచ్చుడు. కాంగ్రెస్ ను తరిమి కొట్టాలె.

- కొత్తరిగి మండి, ఎల్కపల్లి

❖ కాంగ్రెసోళ్లవి తెలివిలేని మాటలు

బెజ్జూర్, నవంబర్ 22: మాకు పంటలు పండాలంటే 24 గంటల కరెంటుండాలె. లేదంటే పంటలకు మస్తు గోసైతది. కాంగ్రేసోళ్లకు తెలివిలేని మాటలు మాట్లాడుతూ మూడు గంటల కరెంట్ చాలు అంటే అదిట్ల. మూడు గంటలు మోటరు వాడెతందుకు 10 హెచ్‌పీ తీసుకోమంటున్నారొ. అంత ఖరీదు పెట్టి మూడు గంటలే కరెంట్ వాడి పంటలు పండించాలంటే రైతు దగ్గర అంత డబ్బులు ఉంటాయా. తెలంగాణ సర్కారులో మాకు ఇబ్బంది ఏమి లేదు. కాంగ్రెసోళ్లు అంటున్న మాటలు వింటే మాత్రం మా పనైనట్టే. **-నికాడి రాములు, ఎల్కపల్లి**

❖ గిప్పుడే కథలు పడుతున్నరు...

కాంగ్రెసోళ్లకు అధికారం రాకముందే కథలు పడుతున్నరు. గిప్పుడే మూడు గంటల కరెంట్ ఇస్తమంటున్నరు. పెద్ద మోటరు పెట్టుకోవాల్నని అంటున్నరు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతమని అంటున్నరు. వీళ్లకు అధికారమిస్తే ప్రజలను ముంచుడు తప్పా.. ఇంకేం రాదు. గిప్పుడు మన రాష్ట్రంలో మంచిగ 24 గంటల కరెంటు సరఫరా అవుతున్నది. మూడు గంటల కరెంటిస్తే ఇగ పొలాల కాడ్నే పండుకోవాలె. 10 హెచ్‌పీ మోటర్లంటే ఇగ ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతే మొదటికే మోసం వస్తది. మళ్లీ రైతులే పైసలేసుకొని మంచి చేసుకోవాలె. కాంగ్రెసోళ్లను నమ్మితే ఇగ ఆగమవుడు తప్పా ఏం ఉండదు.

- రైతు సంజీవ్, గంగాపూర్

❖ తపస్సు చేసినా కాంగ్రెసోళ్లు గెలవరు..

కాంగ్రెసోళ్లు చెప్పినట్లు ధరణి కనుక తీసేస్తే మళ్లీ మన భూములకు కాపలా కాసుడే అయితది. లేదంటే ఢమాల్ అయితయి. ఎవ్వలు పడితే వాళ్లు పేర్లు మార్చుకుంటరు. రైతులను మోసం చేసుడే కాంగ్రెసోళ్ల పని. ధరణితోని ఇబ్బందులన్నీ పోయినయ్. గిప్పుడు వీళ్లకు ఇబ్బంది పెడుతమని చెబుతున్నరు. వీళ్లకు అధికారంలోకి వస్తమని కలలు కంటున్నట్టున్నరు. భూములను అమ్మాలన్నా, కొనాలనుకున్నా ఈజీగా పనై పోతున్నది. మళ్లీ పాత కథే పెడుతమంటే రైతులేం వట్టిగ ఊరుకోరు. ఓటుతోనే కాంగ్రెసోళ్లకు గట్టిగ బుద్ధి చెబుతరు. రేవంత్ రెడ్డి మాట్లాడే తీరు ఒక్కటన్న కరెక్షనిస్తలేదు. ధరణిని తీసేస్తే మళ్లీ పట్వారీల వ్యవస్థ వస్తుంది. రైతులు అనవసరంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాంగ్రెసోళ్ల కపటనాటకాలు ఇక చెల్లవ్. వాళ్లను తెలంగాణ నుంచి ఈ ఎన్నికల ద్వారా ప్రజలు తరిమికొడతరు.

-సుధాకర్, పెంచికల్ పేట్

❖ ఓట్ల కోసం కింద బిగజారుతరా..

బెజ్జూర్, నవంబర్ 22: ఓట్ల కోసం ఎంతకైనా దిగజారి మాట్లాడడం కాంగ్రెసోళ్లకు మంచిది కాదు. ఎందుకంటే 24 గంటలు కరెంట్ ఉచితంగా అందించే కేసీఆర్ సర్కారు రైతులకు చాలా మేలు చేస్తున్నది. గిప్పుడచ్చి అభివృద్ధిని ఓర్వలేక కరెంట్ మూడు గంటలే చాలంటే బుద్ధి తక్కువ పని అని అందరికీ తెలుస్తున్నది. రేవంత్ రెడ్డి ఏదో తెలివిగల్లోడు అనుకుంటే గిట్ట మాట్లాడుతున్నడు. ఓట్ల వచ్చినవని సభలు, సమావేశాల్లో నోటికి వచ్చినంత మాట్లాడితే రైతులు గట్టిగ బుద్ధి చెబుతరు. గమనించి మాట్లాడరు రేవంత్ నేర్చుకోవాలే. రైతుల గురించి పూర్తి గా తెలుసుకోవాలె. రైతుల కష్ట సుఖాలు తెలుసుకొని కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తున్నడు. పంటలు మంచిగ పండితేనే కదా బుక్కెడు బువ్వ దొరికేది. గింత ముచ్చట కూడా తెల్వకుండా మాట్లాడితే ఎట్ల.. అయినా కాంగ్రెసోళ్లకు గెలిసేది లేదు.. అధికారంలోకి వచ్చేది లేదు. వాళ్లయ్యని గాలి కబుర్లే. ఏదో చూసి ఏదో అనుకుటున్నరు. ఢిల్లీ లీడర్ కింద ఉన్నోళ్లు తెలంగాణకు మంచి ఎందుకు చేస్తరు. వాళ్లు ఢిల్లీకే సలాం కొడుతరు.

-చటూల పెద్ద గుండయ్య, (ఎల్కపల్లి)

❖ అంత స్థిమితే ఉంటే మంచిగుండు..

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 21 (నమస్తేతెలంగాణ) : రైతులకు 10 హెచ్‌పీ మోటర్లు కొనుక్కునే స్థోమతే ఉంటే మంచిగుండు. గిప్పుడున్న పరిస్థితుల్లో రైతులకు ఇది సాధ్యమైతదా.. మాకు 3 హెచ్‌పీ మోటార్లు ఉంటనే చాలు. గీ కాంగ్రెస్ లీడర్లు చెప్పినట్లు 10 హెచ్ పీ మోటర్లు కొనాలంటే ఏదో ఒకటి అమ్ముకోవాలె. లేదంటే వాళ్లు కొనిస్తరేమో చెప్పాలె. కాంగ్రెసోళ్లు వస్తే మళ్లీ రాత్రంలో కరెంటు కష్టాలు వస్తయ్. లేకుంటే వీళ్లే రిమోట్ ఢిల్లీ దేవుల ఉంటది. వాట్ల చెబితనే కరెంట్ వేస్తరు. లేదంటే బంద్ చేస్తరు. ఇగ కొన్నాళ్లు ఉంటే ఇంక పెద్ద మోటర్లు కొనుక్కొమ్మని చెప్పినా చెబుతరు. కాంగ్రెసోళ్లను జనం నమ్మే పరిస్థితే లేదు. కాంగ్రెసోళ్లొస్తే మోటర్లకు మీటర్లు వెడుతరు. సరిగ్గా కరెంటియ్యరు.

-కొత్తరిగే నారాయణ, గంగాపూర్, చింతలమానేపల్లి

..ఎందుకివ్వాలి ఒక్క చాన్స్

గిప్పటికే పదకొండు సార్లిచ్చి నిండా మునిగినం..

- ఏం ఒరుగబెట్టిన్రు.. మమ్మల్ని అప్పుల పాలు జేసిన్రు..
- ఎవుసం వదిలేసి కుటుంబం అంతా కూలీలుగా మారినం..
- గిప్పుడేమో మళ్ల మూడు గంటల కరెంటని వస్తున్నరు..
- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే లచ్చ ఖర్చయితది.. మీరిస్తరా..
- కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్న రైతన్నలు..

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 22(నమస్తే తెలంగాణ) : రైతులపై లక్ష రూపాయల ఆర్థిక భారం మోపి, అప్పుల ఊబిలోకి నెట్టాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని రైతులు మండిపడుతున్నరు. మూడు గంటల కరెంట్ సరిపోతదని మీరు చెప్పినమా.. 10 హెచ్‌పీ మోటార్లు కావాలని అడిగినమా.. అని నిలదీస్తున్నరు. మాకు తెలిసినంత వరకు వ్యవసాయానికి 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు సరిపోతాయంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి దానికి కావాల్సిన పైపులు, వైర్లు, స్టార్టర్లు అన్ని కొత్తవి కొనాల్సిందేనని, వీటన్నింటికీ లక్ష రూపాయల కంటే ఎక్కువ అవుతుందని చెప్తున్నరు. అంత మొత్తం కావాలంటే అప్పు తేక తప్పదు.. కోరికోరి కోరదితో తల గోక్కోవాలా అని ప్రశ్నిస్తున్నరు. వ్యవసాయం ఎట్లా చేయాలే మాకు తెలుసునని.. ఆ కాంగ్రెసోళ్లు చెప్పే కల్లబొల్లి మాటలు వింటే కరెంట్ కష్టాలు తప్పనని హెచ్చరిస్తున్నరు. 24 గంటలకు బదులు 3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తమన్నందుకా.. 10 హెచ్‌పీ మోటర్లతో ముమ్ముంనుకు ముంచాలని కుట్రలు చేస్తున్నందుకా.. ఎందుకు అవకాశం ఇ వ్వాలని ప్రశ్నిస్తున్నరు. పెద్ద మోటరు పెడితే బావులు, బోర్లలో నీరు త్వరగా అడుగంటుతాయని, మూడు గంటలు మాత్రమే వచ్చి పోయే కరెంటుతో మోటర్లు కాలిపోతయంటున్నరు. అదే జరిగితే నీటి కోసం ఏడవక తప్పదని, మోటర్ల రిపేర్లకు, కూలీలకు ఖర్చు తప్పదని ఆవేదన చెందుతున్నరు. కాం గ్రెస్ కరెంట్ కుట్రల పై రైతులతో మాట్లాడి 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం..

❖ కరెంటు సమస్య తీరింది.. కాంగ్రెసొస్తే మొదటికొస్తది..

కాగజ్‌నగర్, నవంబర్ 22 కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంట్ సాలంటున్నరు. మరి దినమంతా పనులు ఎట్ల కావాలె. పొలాలకు నీళ్లు ఎట్ల పెట్టుకోవాలె. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఓల్టేజీ, మాటి మాటికి కరెంట్ ట్రిప్ అవడంతో మోటర్లు కాలిపోతుండే. వ్యవసాయ మోటర్ల మరమ్మతుల కోసం మా వద్దకు రైతులు వచ్చి రోజుల తరబడి వేచి ఉండి మోటర్లు మరమ్మతులు చేసుకొని పోయేవారు. రాత్రి వేళల్లో వేసు తడిపే ప్రయత్నం చేస్తుండే. కరెంట్ ఎప్పడో రాదో తెలియదు, వచ్చినా చేను తడిసే వరకు ఉంటదో ఉండదో తెలియక చాలా ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. గిప్పుడు కాంగ్రెసోళ్లకు ఓటేస్తే మళ్లీ పాతకథే మొదలైతది. అందుకే ఆ పార్టీకి ఓటియ్యమని రైతులంతా అనుకుంటున్నరు. అంతటా ఇదే మాట వినిపిస్తున్నది.

- ఎండీ అహ్మద్ పాషా, కాగజ్ నగర్

❖ కరెంట్ ఇయ్యరు..

కాగజ్‌నగర్, నవంబర్ 22: కాంగ్రెసోళ్లు ఎవ్వసానికి ఇచ్చిన కరెంట్ మాకు ఎటు సరిపోలేదు. కరెంట్ ఎప్పుడు వచ్చేదో.....ఎప్పుడు పోయేదో తెలియక పోతుండే. ఇచ్చిన కరెంట్‌తో ఒక మూలకు నీరు అందితే...మరో మూలకు నీరు అందకపోతుండే. దీంతో పంటలు ఎండిపోయేవి. ప్రస్తుతం 24 గంటల కరెంట్ ఉంటున్నది. ప్రస్తుతం నాలుగెకరాల్లో రెండు పంటలు తీస్తున్న. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ పాత రోజులు చూడాల్సి వస్తుంది. కాంగ్రెసోళ్లు ఏదైనా చెయ్యాలన్నా ఢిల్లీ లీడర్లను అడగా లె. అదే కేసీఆర్ అయితే ప్రజలు ఏది కావాలంటే అదే చేస్తరు. **-నానాజీ, ఈజీగాం**

❖ ఐదెకరాలు.. పదెకరాలైంది..

కాగజ్‌నగర్, నవంబర్ 22: నాకు పదెకరాలున్నా, గతంలో ఐదెకరాల్లో మాత్రమే సాగు చేసేటోన్ని. అప్పుడు సాగు చేద్దామన్నా కరెంట్ ఉండేది కాదు. తెలంగాణ అచ్చినంకనే పదెకరాల్లో పంటలు సాగు చేస్తున్న. అది కూడా ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇయ్యడంతోనే పత్తి, మక్క, వరి పంటలు సాగు చేస్తున్న. గిప్పుడు 3 హెచ్‌పీ మోటరే వాడుతున్న. కాంగ్రెసోళ్లు మూడు గంటలు కరెంట్ ఇస్తమంటున్నరు టెన్ హెచ్‌పీ మోటర్లు వాడమంటున్నరు. మా బోరుబావుల్లో పది హెచ్‌పీ మోటర్లకు సరిపడా నీరు కూడా ఉండది. గిట్లయితే రైతులు మళ్లీ ఆస్తులన్నీ ఆమ్ముకునుడే అయితది. అస్సలు వీళ్లతోనే మేలే జరగది. అందుకే కాంగ్రెసోళ్లకు ఓటియ్యమని అందరూ అనుకుంటున్నరు. కేసీఆర్‌ను వద్దనుకోవడానికి ఒక్క కారణం కూడా కనిపిస్తలేదు. **-రాజు, తుంగమడుగు**

❖ తెలంగాణలో కిసాన్ సర్కారే రావాలె..

కాగజ్‌నగర్, నవంబర్ 22: తెలంగాణలో ప్రస్తుతం కిసాన్ హుకుమత్ నడుస్తున్నది. కాంగ్రెస్ హుకుమత్‌లో కరెంట్ కష్టాలు అన్నీ ఇన్ని కావు. కరెంట్ ఎప్పుడ స్తుందో.. ఎప్పుడు పోతుందో ఎవ్వరికీ తెలియకపోతుండే. గంటల కొద్ది కరెంట్ కోతలతోని మోటర్లు సకాలంలో రిపేరు చేయలేక పోయేవాళ్లం. వాట్ల మళ్లీ అదే మాట అంటున్నరు. కరెంటు మూడు గంటలే సాలంట. మూడు గంటలతోని ఎకరం పొలం కూడా పారదు ఇయ్యాల వీళ్ల మాటలు దారుణంగా ఉన్నయ్. రైతుకు మంచి చేస్తమంటలేరు. మూడు గంటల కరెంటిచ్చి ఇంకా గోస పెడతమని చెబుతున్నరు. అందుకే రైతులందరూ మా కాడికి వచ్చినప్పుడు కేసీఆర్ సార్ కే ఓటిత్తం అంటున్నరు. అయనతోనే అన్ని పనులు మంచిగైతయ్. కాంగ్రెసోళ్ల దుక్కుం కక్కుడ నడవదు.

- మహబూబ్ బేగ్, కాగజ్ నగర్

❖ రైతులు ఊరుకోరు..

బెజ్జూర్, నవంబర్ 22: గతంలో కాంగ్రెసోళ్ల పాలనలో రైతులను హరిగోస పెట్టుకున్నరు. గిప్పుడు కూడా మళ్లీ రైతులను కష్టాల పాలు చేస్తమంటే రైతులు ఊరుకోరు. ఎలక్షన్లలో కాంగ్రెసోళ్లకి బుద్ధి చెబుతరు. ఇది గమనించాలె. రైతులు బాగుంటనే దేశం బాగుంటదని పెద్దలు అందరూ చెబుతుంటే మీరేమో రైతులను నాశనం పట్టించాలని చెబుతున్నరు. 24 గంటలు కరెంట్ ఇస్తూ మా కష్టాలు తీర్చిన కేసీఆర్ మీద మీరు గెలిచి చూపెట్టండి, మూడు గంటలే కరెంట్ ఇస్తమని అంటే ఒక్క ఓటు కూడా మీకు పడది. రైతులు అమాయకులని అనుకుంటే మీరు చాలా పొరపాట్లు పడ్డట్టే లెక్క. మీ పప్పులేమి ఉడకవని తెలిసి తెలివి తక్కువ మాటలతో రైతులను మోసం చేయాలని చూస్తే కాంగ్రెసోళ్లకు పుట్టగతులుండవు.

- దొరికె లింగయ్య, బెజ్జూర్

కాంగ్రెస్ 'కాలం'.. పదేండ్లు వెనక్కి..

కౌలుదారు 'కాలమ్'తో రైతులకు అరిగోస తప్పదు..

- అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి మళ్లీ రావొద్దు..
- రైతుల తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే..
- పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు?

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ) : పటేల్, పట్వారీ వ్యవస్థ, ఆ తర్వాత వచ్చిన రెవెన్యూ వ్యవస్థ.. ఏదైనా సరే రైతులను ఏడిపించినయ్. అధికారులు రాత్రికి రాత్రి పట్టాదారుల పేర్లు మార్చి రైతుల బతుకులను ఆగం చేసేటోళ్లు. రాత పద్ధతిలో ఉన్న రికార్డుల్లో, పహాణీల్లో ఇష్టం వచ్చినట్లు మార్చులు-చేర్పులు చేసేటోళ్లు. ఆయన పెన్ను పట్టి రాసేండే భూమి. గీసెండే హద్దు. రైతులకు తమ పేరు మీద ఉన్న భూమి వేరేటోళ్ల పేరిట మారిందన్న విషయం కూడా తెలియదు. అక్కరకో, ఆపబిడ్డ పెండ్లికో, కొడుకు చదువుకో భూమి అమ్ముకుందమని చూసే సరికి వాళ్ల పేరిట భూమి ఉండేది కాదు. అప్పుడు మొదలయ్యేది అసలు కథ.. ఎవ్వరం పక్కన పెట్టి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ, వీఆర్‌వోల చుట్టూ తిరుగుడుకే సరిపోయేది. భూమి కోసం పైరవీలు కొట్లాటలు, గొడవలు, పోలీస్‌స్టేషన్‌లో పంచాయితీలు.. ఇవేవి తెగకపోతే కోర్టు దాకా పోక తప్పేది కాదు. కోర్టుకు పోయిన ముచ్చట ఎంతకూ తెగక ఆరిగోస పడాల్సి వచ్చేది. గప్పట్ల ఈ పంచాయితీలన్నీ హహాణీలో ఉన్న 31 కాలమ్స్‌తో మొదలయ్యేది. ముందుగా హహాణీలో ఉన్న అనుభవదారుకాలంలో భూమి యాజమానిగా ఉన్న రైతు కాకుండా మరొకరి(కబ్జా దారు) పేరు ఎక్కించేటోళ్లు. అది జరిగిన ఏడాదిలోపూ రైతు హహాణీ చెక్ చేసుకోలేదా.. వచ్చే ఏడాదికి అనుభవదారు పట్టాదారు అయ్యేటోడు. అసలు పట్టాదారు రోడ్డున పడేటోడు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ గీ పనే చేస్తనని చెప్పుకొని ఓట్లు అడుగుతున్నరు. అనుభవదారు (కౌలు)దారు కాలమ్ తీసుకు వచ్చి రైతులను మళ్లీసారి మోసం చేయాలని చూస్తున్నరు. భూమిని అమ్ముకోవాలన్నా, కొనాలన్నా.. రైతు వచ్చి వేలిముద్ర పెడితే గానీ సాధ్యం గానీ డిజిటల్ వ్యవస్థ ధరణిని రద్దు చేస్తామంటున్నరు. ధరణిని తీసేసి మళ్లీ రాత పుస్తకాలు తెచ్చి, వీఆర్వోలను పెట్టి, కౌలుదారు కాలమ్ తీసుకొచ్చి.. లంచం ఇస్తే చాలు హక్కుదారుల పేర్లను మార్చే వ్యవస్థను తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నరు. పదేళ్ల కిందట తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఉండెనో.. అదే మళ్ల తీసుకురావాలని చూస్తున్న కాంగ్రెసోళ్లకు పొరపాటున అవకాశం ఇచ్చినా.. తమను నట్టేట ముంచుడు ఖాయమని రైతులు భయపడిపోతున్నరు. మా తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే.. పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు.. ఇవన్నీ తీసుకొచ్చే కాంగ్రెస్ కాలం పొద్దే వద్దు అని తెగేసి చెప్పున్నరు. ధరణి తీసేస్తామంటున్న మోసకారి కాంగ్రెస్‌పై రైతుల అభిప్రాయాలు..

❖ ధరణి బాగాలేనిది కాంగ్రెస్ లీడర్లకే..

బెజ్జూరు, నవంబర్ 22: ధరణి బాగాలేనిది ఒక్క కాంగ్రెస్ లీడర్లకే. వాళ్ల ఆటలు సాగె కావట్టి, బంగాళాఖాతంలో కలుపుతమంటున్నరు. గతంలో 50 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి అవకాశమిస్తే రైతుల కోసం చేసిందేంటో ఒక్కసారి రేవంత్ రెడ్డి చెప్పాలి. చేతనైతే ప్రజలకు మంచి చేస్తమని చెప్పాలె. మంచిగ పనిజేస్తున్న ధరణిని పక్కన పెడుతం అంటే రైతులెవ్వరూ ఒప్పుకోరు. అసలు వీళ్లకు రైతులెవ్వరూ ఓటియ్యరు. వీళ్లు తలకిందుల తపస్సు చేసినా తెలంగాణలో అధికారంలోకి రారు. చెప్పేవన్నీ ఉట్టి ముచ్చట్లే ఉంటయ్. ధరణి చెయ్యవట్టి రైతుల భూములకు మంచి జరుగుతున్నది. తహసీల్ ఆఫీసుల సుట్టూ తిరిగే తిప్పల తప్పింది. మళ్లా ఈ కాంగ్రెసోళ్ల మాట నమ్మితే ఆఫీసుల చుట్టే తిరుగెడతదని రైతులంతా అనుకుంటున్నరు. సీఎం కేసీఆర్‌కే ఓటిస్తమని ఊళ్లలో చెబుతున్నరు.

- దుర్గం శంకర్, లంబాడిగూడ

❖ ఇగ రైతులంతా వలస పోవుడే..

గతంలో భూముల పట్టాలు చేసుకోవాలంటనే లంచాలకు భయపడిపోయాం. పటేళ్లు, పట్వారీలు లంచాలు తిని పట్టాలు చేస్తే వాటికి పూర్తి భరోసా కూడా ఉండేది కాదు. గతంలో భూములు పొదుకొని పట్టణాల పొంట వలస పోయి కూలీ నాలీ చేసుకుంటూ బతికేది. తెలంగాణ అచ్చినంకనే ఇయ్యాల రైతులు ఆనందంగా సాగు చేసుకుంటున్నరు. ధరణి పోర్టల్ తోని భూములకు రక్షణ కలిగింది. కాంగ్రెసోళ్లు మళ్లీ పాత రోజులను తెస్తమంటున్నరు. అంటే రైతులు కాళ్లరిగేలా తిరగాలని అంటున్నరు, ఇగ కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ వలస పోవుడే అయితది. ముంబైకి పోయి ముళ్లేమాటలు ఎత్తుడయితది. రైతులు బాగుండాలంటే ఓటు బీఆర్ఎస్‌కే వెయ్యాలె. ఏ మంచి చేసినా సీఎం కేసీఆర్‌తోనే అయితది. గులిగినా, తిట్టినా మనోళ్లు మనకే. ఢిల్లీ లీడర్లు మనకెందుకు మంచి చేస్తరు.

- చునార్కర్ సంజీవ్, బెజ్జూర్

❖ చేతి పార్ట్టీళ్ల కథ ఒడిసెంది..

ఇప్పుడు భూములు కౌలుకు ఇస్తే ఇబ్బందులు లేవు. ఎందుకంటే రికార్డుల్లో రాతలు చెయ్యవట్టి ఇష్టమున్నట్లు జరిగేది. దీంతో పల్లెల్లో గొడవలు కూడా అయ్యేటివి. ధరణి వచ్చాక ఆ అవకాశం లేకుండా పోయింది. దీంతో పట్టేదార్లు గతంలో భూములు కౌలుకు ఇచ్చేందుకు ఇబ్బంది పడేవారు. భూమి పట్టా ఉండి సాగు చేయలేని పరిస్థితిలో పట్టేదార్లు కౌలుకు ఇచ్చేందుకు భయపడి నష్ట పోయే వారు. కానీ ఇప్పుడు ధరణి పోర్టల్ రావడంతో కౌలు చేసుకున్నా పట్టేదారు అనుమతి లేకుండా ఎలాంటి మార్పులు జరుగకుండా ధరణి కాపాడుకున్నది. ధరణికి అనుకూలంగానే ఓటేస్తే ఈ కాంగ్రెసోళ్లకు బుద్ధి వస్తది. లేదంటే మనల్ని ఇబ్బంది పెడుతరు. ఇగ చేతి పార్ట్టీళ్ల కథ ఒడిశింది.

- షేక్ ఇబ్రహీం, బెజ్జూర్

❖ బంగాళాఖాతంలో కలుపుడు ఖాయం..

దహెగాం, నవంబర్ 22: కాంగ్రెసోళ్లు ధరణిని బంగాళాఖాతంలో కలుపుతమంటున్నరు. ఇగ ముందుగాల ఎన్నికల ఫలితాలతో వాళ్లే బంగాళాఖాతంలో కలుసుడు ఖాయం. వారి మాటలను ప్రజలంతా సీరియస్ గా తీసుకున్నరు. రైతులను ఇబ్బంది పెట్టి వాళ్లు మాత్రం సంతోషంగా ఉండాలని చూస్తున్నరు. దశాబ్ది రాజ్యం తెద్దామని చూస్తున్నరు. ధరణి చెయ్యవట్టి ఆన్‌లైన్ లో రికార్డులన్నీ సక్కగా ఉంటున్నయ్. గిప్పుడు మళ్లీ చేతి రికార్డులు పెడితే అధికారులదే రాజ్యమైతది. లంచాలిస్తనే పనులైతయ్. అయినా కాంగ్రెసోళ్లు అధికారంలోకి వచ్చుడు కల్లే..

- ఎల్కల బాబుజీ, దహెగాం

❖ పట్వారీ వ్యవస్థంటే మళ్లీ తిప్పలే..

దహెగాం, నవంబర్ 22: కాంగ్రెసోళ్లు అన్నట్లుగా ధరణి పోర్టల్ తీసేస్తే రైతులకు ఎంతో గోసైతది. సీఎం కేసీఆర్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణలోకి తీసుకొని రెవెన్యూ చట్టాన్ని మార్చి వేసింద్రు. వెంటవెంటనే పరిష్కారమైతున్నది. భూమి లన్నీ కంప్యూటరైజ్ అయినయ్. రైతుల భూమిని తారు మారు చేసే అవకాశం ఎవరికీ లేకుండా పోయింది. కాస్తుకాలం తీసేయడం కూడా ఎంతో గొప్ప విషయం. ఇగ గిసొంటి ధరణిని ఏదో చేస్తమని కాంగ్రెసోళ్లు పిచ్చి లేసినట్లు మాట్లాడుతున్నరు. తెలంగాణలో ఇగ కాంగ్రెసోళ్ల కాలం పోయింది. ఇప్పుడున్నదంతా రైతు రాజ్యమే. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు. వాళ్లు ఇగ గట్ల కలలే కనాలే.

- తోటరాజు, దహెగాం

❖ తెలిసీ తెలిసి కాంగ్రెస్‌కు ఓటిస్తరా..

ఇప్పుడు ఉన్న విధానంలో ఆన్‌లైన్‌లో ఎక్కడి నుంచైనా పహనీ తీసుకునే అవకాశం ఉంది. ధరణి కంటే ముందు మా పహనీలు తీసుకోవాలన్నా, బ్యాంకులకు పొంట వలస పోయి కూలీ నాలీ చేసుకుంటూ బతికేది. తెలంగాణ అచ్చినంకనే రైతులు ఆనందంగా సాగు చేసుకుంటున్నరు. తెలంగాణ ప్రభుత్వం ధరణి తేవడంతో మా భూముల సమస్యలు పూర్తిగా పరిష్కారమైనయ్. భూముల సమస్యలు దాదాపు పోతున్నయ్. మళ్లీ వీళ్లు వస్తే పల్లెల్లో గొడవలయితయ తెలిసి తెలిసి కాంగ్రెస్ ఎవ్వరన్నా ఓటిస్తరా.. వాళ్లు వచ్చేది లేదు..సచ్చేది లేదు. వాళ్లను ప్రజలెవ్వరూ పట్టించుకుంటలేరు. ఇగ ఈ ఎన్నిక ల్లో కూడా బుద్ధి చెప్పుడు ఖాయం.ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు గట్టిగనే షాక్ ఇస్తరు. మూడు గంటల కరెంటు చాలని వారి ఓటమి వారే కొనితెచ్చుకున్నరు.

-ఎల్కల కార్తీక్,రణవెల్లి, చింతలమానేపల్లి